తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 24-04-2024 | పేజీల్-12

# 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

## 6 గ్యారంటీల్లో హామీల అమలులో విఫలమైంది

## అర్హులైన రైతులందరికీ రైతు బంధు ఎక్కడ?

## ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్ 23:
100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, డిసెంబర్ 9 తేదీన 6 గ్యారంటీల్లో 13 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతు బంధు ఆపిన ఘనులు వీళ్ళే అని ఆయన అన్నారు. రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అర్హులైన రైతులందరికీ రైతు బంధు వచ్చిందని నిరూపిస్తే.. మా ఎంపీ అభ్యర్థిని ఎన్నికల బరి నుంచి తప్పిస్తా అని జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉంది.. 2 లక్షల ఎకరాలు ఎండినందుక ఓటు వేయాలా..? అని ఆయన

మిగతా 2లో..

# రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

## డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలాసాధ్యం?

## మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటల



హైదరాబాద్ఏప్రిల్23: సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాధ్యత అంటూ ప్రజలకు

మిగతా 2లో..

# అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

## భారీగా నష్టపోయిన రైతులు

హైదరాబాద్,ఏప్రిల్23:
అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట

మిగతా 2లో..




# బలహీనవర్గాల ప్రతినిధి కాసాని

## అతడిని గెలపించాల్సిన బాధ్యత అందరిది

## రాజేంద్రనగర్‌లో ప్రచారం నిర్వహించిన కేటీఆర్

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్టులు

## ఇప్పుడు రెండో పార్ట్ మొదలయ్యిందన్న కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్23: బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్‌కు మంచి సీట్లు రావాలన్నారు. బీఆర్ఎస్‌కు

మిగతా 2లో..

# బలరాం నాయక్‌కి మావోయిస్టులు సహకరించాలి

## తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు

భద్రాచలం,ఏప్రిల్23:
మహబూబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కి మావోయిస్టులు కూడా సహకరించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంచల కామెంట్ చేశారు. భద్రాచలంలో కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ

మిగతా 2లో..



# 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నించారు. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేయటంతోనే.. తక్కువ ధరకు ధాన్యం అమ్మల్సిన దుస్థితి అని, ఫ్లోరైడ్ పీడిత జిల్లాను ధాన్యాగారం గా మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. నాగార్జునసాగర్ డ్యాం మీదకు వెళ్లే ధైర్యం ఉందా అని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. టెయిల్ పాండ్ నుంచి నీరు పోతుంటే ఇద్దరు మంత్రులకు సోయి లేదని, ఇరిగేషన్ మంత్రికి.. సెక్రటరీ కేంద్రానికి లేఖ రాసింది నిజం కాదా.? అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది. పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్లను తన్ని తరిమేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగర్ నీళ్లను దోచుకు పోతుంటే మంత్రులు టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు. రేపు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో మంత్రులు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

# బలరాం నాయక్‌కి మావోయిస్టులు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి..

భద్రాచలంలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు చంపుతామని బెదిరించినప్పటికీ అభివృద్ధి పనులు చేశామని తుమ్మల నాగేశ్వర చెప్పారు. ప్రాణాలకు లెక్క చేయకుండా పరిపాలన అందించామన్నారు. ఎప్పుడూ కూడా అభివృద్ధిని ఆపలేదని పేర్కొన్నారు. భద్రాచలంలో కమ్యూనిస్టులు గెలుపొందిన సమయంలో కూడా అభివృద్ధిని ఆపకుండా చేశామన్నారు. ప్రజల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని గెలిపించేది కోసం మావోయిస్టు బలరాం నాయక్ కి మద్దతు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వర కోరారు.గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్నో మార్లు మావోయిస్టు ఏజెన్సీ ప్రాంతంలో



పర్యటించవద్దని హెచ్చరించారు. పర్యటిస్తే చంపుతామని బెదిరించారు. ఇవాళ చస్తే రేపటి ప్రజల కోసం సేవ చేస్తూ చనిపోతే అంతకంటే సంతోషం మరొకటి లేదని, మేము వాగుల్లో వంకల్లో జీపులు వేసుకొని తిరిగామని అప్పుడు మా కోసం అమర్చిన మందు పాత్ర కూడా పేలలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిక్కచ్చిగా నిస్వార్థంగా పనిచేస్తే మందు పాతరలు కూడా పేలవని అన్నారు. ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నాడని కాబట్టి మా మందు పాత్రలు కూడా పేలడం లేదని ఆరోజు మావోయిస్టులు ప్రకటించారు. మీరు అడవుల్లో ఎవరికోసం అయితే ఉద్యమాలు చేస్తున్నారో ప్రాణాలు పరంగా పెట్టి గిరిజనులు అభివృద్ధి కోసం మీరు ఉద్యమాలు చేస్తున్నారని కాబట్టి ఆ గిరిజన అభివృద్ధి కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మీరు కూడా మాకు మద్దతు ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు మావోయిస్టు విజ్ఞప్తి చేశారు.

### రేవంత్ హామీలు

# నమ్మశక్యం కాదు

మొదటిపేజీ తరువాయి..

హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికె మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యునిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ప్రతినిధి కాసాని



మొదటిపేజీ తరువాయి..

8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటదని చెప్పుకొచ్చారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీరాముడు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఓడిపోయినా కూడా శ్రీరాముడికి ఏం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పదేండ్లలో తెలంగాణ ఏం చేశారంటే బీజేపోళ్లకు చెప్పడానికి ఏం లేదు. ఏమన్న అంటే జైశ్రీరాం తప్ప ఇంకోటి లేదు. తెలంగాణకు ఒక్క కాలేజీ, పాఠశాల ఇవ్వలేదు. గుడికి పైసలు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. శ్రీరాముడితో పంచాయితీ లేదు. రాముడు బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు. బీజేపీ ఓడిపోయిన తర్వాత కూడా శ్రీరాముడు మంచిగా ఉంటడు. ఏం ఫరక్ పడదు. మతం పేరుతో రాజకీయం చేయడం, ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఆడబిడ్డలు ఆలోచించి ఓటేయాలి. 2014లో మోదీ ప్రధాని అయినప్పుడు సిలిండర్ ధర తక్కువగా ఉండే. ఇప్పుడు పెంచిండు. మోదీ దేవుడు అని బండి సంజయ్ అంటుండు. మోదీ ఎవరికి దేవుడు..? పెట్రోల్ ధరల పెంచినందుకా..? సరుకు రవాణా ఛార్జీలు పెంచి నిత్యవసరాలు పెంచి బతుకులు ఆగం చేసినందుకు దేవుడా..? జై శ్రీరాం అంటే మనందరం మొక్కుదాం.. తెలంగాణకు నయా పైసా పని చేయని బీజేపీని మాత్రం ఓట్లతోనే తొక్కుదాం.. బుద్ది చెబుదాం అని కేటీఆర్ అన్నారు. కృష్ణా జలాల్లో మన వాటా తేల్చాలని పదేండ్ల నుంచి కేసీఆర్ అడిగితే ఇంతరకు స్పందన లేదు. వాటా తేల్చలేదు. నీటి చుక్క పంచలేదు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వండి అంటే అది లేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే. ఈటల, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు. కిషన్ రెడ్డిని పోటీ చేసేందుకే భయపడేలా చేసిందే బీఆర్ఎస్ అన్న విషయం గుర్తుంచుకోవాలె. రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. ఈ నియోజకవర్గంలో చేవెళ్ల మూడో స్థానానికి పరిమితం అవుతుంది అని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు బోటింగ్‌లో
# ఉపాధి కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**ధారూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** కోట్ పల్లి ప్రాజెక్టులో జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బోటింగ్ లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని దోమ రమేష్, దొంద్రంపల్లి రమేష్,మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ ను కలసి వినతి పత్రం అందజేశారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ఒకే వర్గానికి అవకాశాలు కల్పిస్తున్నారని నిర్వాహకుల కు పలు మార్లు కలిసి మిగిలిన సామాజిక వర్గాలకు చెందిన వారికి కూడా అవకాశం కల్పించాలని కోరగా నిర్వాహకుల నుండి ఎలాంటి స్పందన లేదని కావున అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు



**కొడంగల్ 23 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మండల వ్యాప్తంగా ఆంజనేయస్వామి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోడంగల్ మండల కేంద్రంలో పలు ఆంజనేయస్వామి ఆలయాల లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొడంగల్ నుండి ఎన్కేపల్లి వెళ్ళు దారిలో పురాతన శ్రీ శేషు ఆంజనేయస్వామి దేవాలయం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ శేషు ఆంజనేయ స్వామి ఆలయంలో వేద పండితుని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. శ్రీ శేషు ఆంజనేయ స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున పుర ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి ప్రార్థన శ్రీ శేషు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పురాతన శ్రీ శేషు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితుడు మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణంలోని సన్నివేశాన్ని వివరించి చెబుతూ 14 సంవత్సరాలు వనవాసం వెళ్ళిన స శ్రీ సీతారామ సైత లక్ష్మణులు అడవిలో కుటీరం ఏర్పరచుకొని ఉండగా రాక్షసుడు బంగారు మాయలేడిగా సీతమ్మ వారి కంటపడి పడటంతో రాములవారితో ఆ బంగారు లేడీ కావాలని కోరడంతో బంగారు లేడి తేవడానికి వెళ్లిన రామచంద్రుడు తన సోదరుడు రాకపోవడంతో అన్న రామచంద్రుడిని వెతకడానికి తమ్ముడు లక్ష్మణుడు వెళ్లడంతో సీతమ్మ తల్లి ఉన్న కుటీరంకు రాక్షస రాజు రావణుడు వచ్చి సీతమ్మ తల్లిని మాయాబలంతో అపహరించుకొని లంకకు తీసుకు వెళ్లిపోయాడు, బంగారు లేడీ రూపంలో ఉన్న మాయ రాక్షసుడిని తన ధనుర్భావంతో వధించి వేశాడు. తన కుటీరంకు రాగా సీతమ్మ తల్లి అక్కడ లేకపోవడంతో ఎక్కడెక్కడో వెతికిన జాడ తెలవకపోవడంతో రామచంద్రుని బంటు ఆంజనేయస్వామి వారికి ఆగు పడడంతో ఆంజనేయ స్వామి శ్రీ రామచంద్ర ప్రభు ఆశీర్వచనంతో ఎన్నో మైళ్ళ సముద్రాన్ని లగ్గించి లంకకు వెళ్లి సీతమ్మ తల్లి జాడ తెలుసుకున్న రోజు కావడంతోనే ఈ ఒక్క రోజును గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలియజేశారు . అనంతరం పురాతన శ్రీ శేషు ఆంజనేయ స్వామి ఆలయంలో కొడంగల్ మండల కేంద్రానికి చెందిన కురువ వెంకటేష్ అన్న ప్రసాద వితరణ గావించారు . కార్యక్రమంలో భక్తులు, పలువురు ప్రముఖులు , పురజనులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా
# స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు



**శంకర్ పల్లి 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో శంకరపల్లి మండలం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పిసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి వై ప్రకాష్ గుప్తా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్పల్లి మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు హనుమంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుతూ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్య నిర్వాహ అధ్యక్షులు ప్రశాంత్ ,మున్సిపల్ నాయకులు శంకర్పల్లి మాజీ ఉపసర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్, సీనియర్ నాయకులు ఎజాస్ బాయ్, బద్దం కృష్ణారెడ్డి, శేరి అనంత్ రెడ్డి, కాశెట్టి మోహన్, బల్వంత్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ అస్లం మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్సి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభా యాత్రలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** హనుమాన్ జయంతి ఊరేగింపు యాత్రలతో భారతదేశంలో సంస్కృతీ, సాంప్రదాయాలు పెంపొందడంతో పాటూ దేశ భక్తి కూడా పెరుగుతుందనీ చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ లో నిర్వహించిన శోభా యాత్రలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా చేవెళ్ల ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో భక్తి భావం పెరగడం దేశ ఐక్యతకు చిహ్నమని ఆయన చెప్పారు.15 ఏళ్లుగా శంషాబాద్ లో శోభా యాత్ర నిర్వహిస్తున్న స్థానిక యువకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు.అయితే ఓ వైపు యువకుల్లో భక్తి భావం పెరుగుతుండగా కొందరు దుర్మార్గులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హనుమాన్ గుడిని కూల్చి వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అదేవిధంగా తనను ఆదరించి అభిమానించి ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేయాలని తనను గెలిపించాలని ఆయన యువకులను ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి
# శోభాయాత్రలో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** సిరి లింగంపల్లి నియోజకవర్గంలోని హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శోభయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాధాకృష్ణ గౌడ్,ఉపాధ్యక్షులు కంది చిన్న,జనరల్ సెక్రటరీ రవి కుమార్,దొంతి శ్రీధర్ ముదిరాజ్,దేవేనంద్ యాదవ్,నాయకులు శేఖర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, యాదగిరి, ప్రవీణ్ కుమార్, నర్సింహ, బుజెండర్, రాజు యాదవ్, సాయి కౌశిక్,సాయి కిషోర్, దినేష్, శవణ్ కుమార్, నితిన్ గౌడ్, శ్రీనివాస్, భాస్కర్, వీరేందర్, రాజేష్ యాదవ్, మహేష్ బాబు,గోపాల్ గౌడ్, మురళి, గోపి, స్వరూప్ డివిజన్ నాయకులు, ప్రజలు, నాయకులు, యు-వకులు తదితరులు పాల్గొన్నారు..

## దేశంలో అన్ని వర్గాల ప్రజల
# మద్దతు మోదీకే: కొండా సంగీతా రెడ్డి




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** దేశంలో కుల,మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ,భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని కొండా సంగీతా రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ కార్పొరేషన్ లో ఆమె తన భర్త,చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ...మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మె-ుత్తం సిద్ధమైందని ఆమె అన్నారు.మోదీ ఆర్థిక విధానాలు,సంస్కరణల ఫలితంగానే దేశం ఇవాళ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో ఎదిగిందని ఆమె చెప్పారు. మరి కొద్ది రోజుల్లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడానికి మోదీని మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందని కొండా సంగీతా రెడ్డి చెప్పారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు.ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల గొంతుక కాసానిని గెలిపిద్దాం

- ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం
- బిజెపి రాముని పేరుతో రాజకీయం చేస్తుంది
- తెలంగాణలో 12 ఎంపీ స్థానాలు గెలిపించండి
- కాసాని నామినేషన్ ర్యాలీలో మాజీ మంత్రి కేటీఆర్
- కాసాని నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యేలు యాదయ్య ప్రకాష్ గౌడ్ అరికెపూడి గాంధీ మెతుకు ఆనంద్ కొప్పుల మహేశ్వర్ రెడ్డి మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్.






**చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వరి ముదిరాజును చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం కాసాని నామినేషన్ ర్యాలీలో కాసానికి మద్దతుగా మాజీ మంత్రి కేటీఆర్ సబిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. కాసాని ముదిరాజ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ర్యాలీలో కేటీఆర్ మాట్లాడుతూ... బలహీన వర్గాల గొంతుక కాసాని గెలిపిద్దాం అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ నాటకాలు ఆడుతుంది అన్నారు. డిసెంబర్ 9 న రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రుణమాఫీ చేయకపోగా పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అని ఆగస్టు 15 లోపు రు-ణమాఫీ చేస్తానని మరోసారి ప్రజలను మభ్యపెడుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫవం చెందిందన్నారు. రాముని పేరుతో బిజెపి పార్టీ రాజకీయం చేస్తుందని అన్నారు తెలంగాణకు చేవెళ్ల ప్రాంతానికి ఏం చేశారని బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓటు అడుగుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణకు ఒక కళాశాల పాఠశాల గుడికి డబ్బులు ఇచ్చినవా ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చావా అని ఏం చేశారో బిజెపి చెప్పాలన్నారు. చెప్పారన్నారు. తెలంగాణ ప్రజలకు రామునికి ఎలాంటి పంచాయ లేదని రాముడు బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి కాదని రాముడు అందరికీ సమానమని దేవుడని అన్నారు. దేవుడైన రాముని పేరుతో బిజెపి కుటిల రాజకీయాలు చేస్తుందన్నారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు 12 ఎంపీ స్థానాలు గెలిపించాలని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో మంత్రిగా పట్నం మహేందర్ రెడ్డి ఎంపీగా రంజిత్ రెడ్డి పదవులు అనుభవించి కాంగ్రెస్కి వెళ్లి పార్టీని మోసం చేశారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మహేందర్ రెడ్డికి రంజిత్ రెడ్డికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీసీల ఐక్యత కోసం కృషిచేసిన కాసాని కి సంబంధ వర్గాలు అండగా ఉండి ఎంపీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ స్థాయి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీకి చుక్కెదురు

- త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్న జడ్చర్ల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ 25 మంది మాజీ సర్పంచులు



**రాజాపూర్ ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి ):-** పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని రంగారెడ్డి గూడ గ్రామంలో నేడు శసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు %ూ%. రాజేశ్వర్ రెడ్డి (గొల్లపల్లి )రవి రాథోడ్ నాయక్ (బూరుగుపల్లి పెద్ద తండా )దీపక్ రాథోడ్ నాయక్ (మట్టుబండ తండా )రాములు నాయక్ (దేవునిగుట్ట తండా )శారదా (మరిచేటుతండా )మోహన్ నాయక్ (లక్ష్మణ్ నాయక్ తండా ) గార్లు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు ప్రకటించారు.

# చేవెళ్లలో గెలుపు నాదే

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి
- రాజేంద్రనగర్ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన రంజిత్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్లో గెలుపు నాదే అని గడ్డం రంజిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి రాజేంద్రనగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శశాంక కు మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శుభప్రదమైన హనుమాన్ జయంతి సందర్భంగా దేవుని ఆశీస్సులతో నామినేషన్ వేశానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 25 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి 50 వేల మంది కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి రెండో సెట్ ను నామినేషన్ వేస్తానని తెలిపారు. 25 వ తేదీన కాంగ్రెస్ కార్యకర్తలు అంటే భారీగా తరలివచ్చి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన బీమ్ భరత్, రాజేంద్రనగర్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడీమిక్స్ లారీ డ్రైవర్స్‌కి న్యాయం చేసిన బిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "రెడీ మిక్స్"లారీ కాంట్రాక్టర్ సురేందర్ రెడ్డి దగ్గర కుల్దీప్, సంజయ్ కుమార్, అనే డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్స్ గా పనిచేస్తుండేవారు. డ్రైవర్స్ కుల్దీప్, సంజయ్ కుమార్, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ ఇద్దరు డ్యూటీ మానేశారు. రెడీమిక్స్ కాంట్రాక్టర్ సురేందర్ రెడ్డి, డ్రైవర్స్ ఇద్దరికీ ఫిబ్రవరి, మార్చ్ రెండు నెలల వేత్తనం 50/- వేల రూపాయలు ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ని బెదిరించి పంపించేవాడు. వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కుల్దీప్, సంజయ్ కుమార్,కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ కాంట్రాక్టర్ సురేందర్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ కు రావలసిన రెండు నెలల వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఇద్దరికి మొత్తం 50/- వేల రూపాయలు ఇప్పించారు. డ్రైవర్స్ కుల్దీప్, సంజయ్ కుమార్, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం..కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దాం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ రోడ్ నెంబర్ వన్ లోని గాంధీ విగ్రహం నుంచి మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ నియోజకవర్గ ఇంచార్జి విజయారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాదయాత్ర ప్రారంభించి గడప గడపకు తిరుగుతూ విస్తృత పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పేదల సంక్షేమానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అధికారంలోకి రాగానే ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రభుత్వ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, సంజీవ రెడ్డి, ఫణి కుమార్, అరవింద రెడ్డి, గొట్టిముక్కల దేశాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సద్దాం మొయిజ్, కెపిహెచ్ బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కలికోట బాలరాజు, మహిళా డివిజన్ అధ్యక్షులు మారుతీ, జోజమ్మ, రేష్మ, వాణి, మణి, సంధ్య, అంజి రెడ్డి, పవన్, జిబిన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శికి

## శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** వివేకానంద నగర్ డివిజన్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో నూతనంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శిగా ఎన్నికైన స్రవంతి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని, బీజేపీ గెలుపుకై మరింత కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా

## పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- కూకట్‌పల్లి అభివృద్ధి పీజేఆర్ హయంలోనే
- పీజేఆర్ అభిమానులంతా పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు
- సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పిజేఆర్ తనయ విజయ రెడ్డి





**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పిజేఆర్ తనయ విజయ రెడ్డి అన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆసియాలోని అతిపెద్ద కాలనీగా పేరుంది నాకు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రోడ్ నెంబర్ 1,2,3,4,5 తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఒకవైపు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మరోవైపు దివంగత నేత పిజేఆర్ కుమార్తె విజయ రెడ్డిలు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళా సమస్యలను పరిష్కరించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి కోరారు. పిజెఆర్ కుమార్తె సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు విజయ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న కూకట్ పల్లి నియోజకవర్గంగా అవతరించిందన్నారు. పీజేఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అద్యక్షులు తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాపరెడ్డి, బషీర్ ,మోయిన్ , సంజీవరావు, మేకల మైకల, సునీల్ యాదవ్, గొట్టిముక్కల దేశాలు , మొక్కల వెంకట్, భీమ్రావు, ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, మారుతి, అప్పారావు, రేష్మ, సంధ్యారాణి, మనీ, వాణి తదితరులు పాల్గొన్నారు.

### చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి

## దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ
- హనుమాన్ జయంతి వేడుకల్లో భారీగా పాల్గొన్న భక్తులు
- భక్తులకు అన్నదానం చేసిన ఎల్కుర్తి రామకృష్ణ, రాజ్యలక్ష్మి దంపతులు



**నందిగామ, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):** శ్రీరామ భక్త హనుమాన్ జయంతిని పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో పట్టణ ప్రముఖులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ భజన భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. పల్లకిలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మోస్తూ శ్రీరామ జయరామ నినాదాలతో భక్తులు ఆటలు పాటల భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చర్య, అర్చకులు కృష్ణ, సునీల్, ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు పట్టణానికి చెందిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి దంపతుల కుమారుడు ఎల్కుర్తి రామకృష్ణ రాజ్యలక్ష్మి దంపతులు అన్నదానం చేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన బొట్టు రమేష్ రవి భక్తులకు చల్లని నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎల్కుర్తి రామకృష్ణ రాజ్యలక్ష్మి దంపతులను కాలువ పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసాని నర్సింలు, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, అందె రాజేశ్వర్, మంచిరేవుల అశోక్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హోమ్ కుక్స్ నుండి 'మాస్టర్ చెఫ్ ఇండియా తెలుగు' వరకు

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** వంటకాల పోటీ ప్రదర్శన మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగును ప్రారంభించేందుకు సోనీ లైవ్ సిద్ధమవు తున్నందున ప్రాంతీయ వంటకాల ప్రపంచంలోకి ప్రవేశించి ప్రఖ్యాత టైటిల్‌ను గెలుచుకోవడానికి పోటీదారులు సిద్ధంగా ఉండాలని మాస్టర్ చెఫ్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగులో చెఫ్ సంజయ్ తుమ్మా, చెఫ్ నికితా ఉమేష్, చెఫ్ చలపతి రావు న్యాయనిర్ణేతలుగా మాత్రమే కాకుండా ఔత్సాహిక హోమ్ కుక్‌లకు మార్గదర్శకులుగా కూడా ఉంటారని తెలిపారు. కచ్చితమైన ఎంపిక ప్రక్రియ తర్వాత, ఉత్తమ హోమ్ కుక్‌లు మాత్రమే మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు కిచెన్‌లో గౌరవనీయమైన స్థానాన్ని పొందగలిగారని తెలిపారు. మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు కిచెన్‌లోకి ప్రవేశించిన 10 మంది ప్రతిభావంతులైన చెఫ్‌లుగా విన్ బాషా(అనంతపురం), అంజాద్ లాలా(హైదరాబాద్), పి.అశ్విని(మదనపల్లె), రోహిత్ మనోహర్ చిదురాల(వరంగల్), జస్వీన్ కౌర్(విజయవాడ), నీతూ శర్మ, శ్యామ్ గోపిశెట్టి(వైజాగ్), అఖిల్ తుంపూడి, రవిప్రకాశ్ చంద్రన్, రాగాశ్రీ ఉన్నారని తెలిపారు.

## ఉమ్రా యాత్ర వెలుతున్న బాబీని అభినందించిన దామోదర



**అందోల్, ఎప్రిల్23 (ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో దామోదర విజయం సాధిస్తే మునిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాబీ ఉమ్రా యాత్ర చేస్తానని మోక్కుకున్నాడు. తన ప్రార్థన ఫలించిన సందర్భంగా మోక్కు చెల్లించడానికి ఉమ్రా యాత్రకు బాబీ తన భార్యతో కలిసి వెళ్తున్న విషయం తెలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ బాబిని అభినందించారు. ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాబీ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో దామోదర్ రాజనర్సింహ ఘన విజయం సాధిస్తే తను మక్కా యాత్ర చేస్తానని మొక్కుకున్నారు. తన సంకల్పం ఫలించి నియోజకవర్గ అభివృద్ధి ప్రగతిపథంలో దూసుకుపోతున్న వేల బాబీ తాన మోక్కును తీర్చుకునేందుకు మక్కా తీర్థయాత్ర కు వెళ్తున్న సమాచారం తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ వారి ఇంటికీ స్వయంగా వెళ్ళి అభినందించారు. వారి ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రంగనాథస్వామి దేవస్థాన అర్చకుడి హఠాన్మరణం

– ప్రధాన అర్చకుడిగా శృంగారం రాజగోపాల్ చార్యులు సేవలు




**హైదరాబాద్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ తిరుపతిగా ఖ్యాతిపొందిన జియాగూడలోని ప్రఖ్యాత రంగనాథస్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు శృంగారం రాజగోపాలా చార్యులు(55) ఆకస్మిక మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజగోపాలాచార్యులు సోమవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటుకు గురికావడంతో కన్నుమూసినట్లు ఆయన సోదరులు, ఆలయ నిర్వాహకులు ఎస్.టి.చారి, శేషాచార్యులు తెలియజేశారు. జియాగూడలోని రంగనాథ్ నగర్ ప్రాంతంలోనే నివాసముండే రాజగోపాలాచార్యులుకు భార్య, కుమారుడు శ్రీనివాస రంగనాథాచార్యులు, కూతురు ఉన్నారు శతాధిక దేవాలయాల ప్రతిష్టాపక యజ్ఞాచార్యులుగా, దేవతామూర్తుల అలంకార భట్టర్గా, మన దేశంలోనే కాకుండా అమెరికా తదితర విదేశాలలోనూ హిందూ దేవాలయాల పురోభివృద్ధికి పాటుపడిన యజ్ఞాచార్యులుగా రాజగోపాలాచార్యులు ఖ్యాతిపొందారు. దాదాపు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన జియాగూడ రంగనాథస్వామి దేవాలయంలో తన పూర్వీకుల పరంపరను కొనసాగిస్తూ ఆలయంలో ప్రధాన అర్చకుడిగా స్వామివారి సేవలో తరిస్తూవచ్చారు. రాజగోపాలాచార్యులు ఆకస్మిక మరణంతో జియాగూడలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పలువురు అధికార, అనధికార ప్రముఖులు, భక్తులు, వేదపండితులు తరలివచ్చి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తపర్చారు. రాజగోపాలాచార్యుల భౌతికకాయానికి ఈనెల 24న బుధవారం ఉదయం 11గంటలకు పురానాపూల్ దహనవాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు ఆయన సోదరులు ఎస్.టి.చారి, శేషాచార్యులు తెలిపారు.

# చేవెళ్ల గడ్డ బీఆర్ఎస్ అడ్డా: రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర నుండి ప్రధాన చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు.చేవెళ్ల పార్లమెంట్ నలుమూలల నుండి భారీ ఎత్తున విచ్చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయాకురాళ్లు, శ్రేయోభిలాషులకు కేటీఆర్ అభివాదం చేశారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మేజరిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని కోరారు.అంతకముందు శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ "శ్రీశ్రీశ్రీ తుల్జభవాని" అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి..ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు,బూత్ కమిటీ మెంబర్లు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ ఎత్తున కార్ ర్యాలీ గా శేరిలింగంపల్లి లోగల తుల్జభవాని ఆలయంలో నుండి బయలుదేరి నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు వెళ్లి అక్కడినుండి కేటీఆర్ రోడ్ షో లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబిత ఇంద్ర రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,పరిగి మాజీ ఎమ్మెల్యే మహేవశ్వర్ రెడ్డి,శాసనమండలి సభ్యురాలు సురభి వాణి దేవి,ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు,అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు,బస్తీ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు గట్టి షాక్

– మంత్రి దామోదర సమక్షంలో పార్టీలో చేరిన బిఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలు





**అందోల్, ఎప్రిల్23, (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గ పరిధిలోని రేగోడు మండలం టి. లింగంపల్లి, గజ్వాడ గ్రామాల నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కీ చెందిన ముఖ్య కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరికలు సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో జరిగాయి. అందోల్ నియోజకవర్గంలోని రేగోడు మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ రాధా కిషన్ గారితో పాటు టి.లింగంపల్లి, గజ్వాడ గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, వెంకట్, రాధా కిషన్, ఇతర నాయకులు,100 మంది ముఖ్య కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కీ రాజీనామా చేసి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి నివాసంలో జరిగిన చేరికల కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్, రేగోడ్ మండల జడ్పిటిసి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ రేగోడు మండల అధ్యక్షులు దిగంబర్ రావు, పీసీసీ సభ్యులు కిషన్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న విజగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ వేముకుంట శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటా శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బి జగదీశ్వర్ గౌడ్. అదేవిధంగా డివిజన్ యువనాయకులు దొంతి కార్తిక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతి సత్యనారాయణ గౌడ్ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండ విజయ్ కుమార్,పుట్ట వినయ్ కుమార్ గౌడ్ స్థానిక నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,అలీ,హరి రాజన్ చందానగర్ డివిజన్ మాజీ యువజన అధ్యక్షుడు శ్రీనివాస్ చారి నరేందర్ దీపక్ వెంకటేష్ ఉపేందర్ విగ్నేష్ యోజన నాయకులు స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

– చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కొరకు రంజిత్ రెడ్డిని గెలిపించండి

– డిసిసి ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బాలాజీ నగర్ గణేష్ నగర్ లో రంజిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి,గోనె ప్రతాపరెడ్డి మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, మహిళా కార్యదర్శి గోనే సరిత ప్రతాప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేతి గుర్తుకే ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేద ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు అవుతాయన్నారు. నిత్యం ప్రజల కోసం పోరాటం చేసి నాయకుడు ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలు తెలిసిన నేత రంజిత్ రెడ్డి అని అన్నారు. రంజిత్ రెడ్డి ని గెలిపిస్తే చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, పడాల ప్రభాకర్, అత్తిలి రవీందర్ రెడ్డి, దుర్గ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, బండారి శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, మల్గరి మల్లారెడ్డి, రాములు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను బలోపేతం చేయడమే సంస్థల లక్ష్యం

– మేనేజర్‌లు రాజ్ కుమార్, వెంకటసుబ్బారావు

– పాఠశాల అభివృద్ధికి జాన్సన్ కంట్రోల్స్, యునైటెడ్ సంస్థల సహకారం

– నిరంతరం సహకారం అందిస్తున్న సాబేర్ కు కృతజ్ఞతలు



**యాచారం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చింతపట్ల గ్రామాన్ని దత్తత తీసుకొని సిఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా జాన్సన్ కంట్రోల్స్ కంపెనీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరబాద్ సంస్థలు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పూర్తయిన పనులను మంగళవారం ఆ సంస్థల సీనియర్ మేనేజర్ రాజ్ కుమార్, మేనేజర్ వెంకట్ సుబ్బరాజు సభ్యులతో కలిసి ప్రారంభించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామంలో 14 ఇంకుడు గుంతలు, హైస్కూల్లో బిల్డింగ్ పై కప్పు మరమ్మత్తులు, గోడల మరమ్మత్తులు, తరగతి గదులు, ల్యాబ్స్, విద్యుత్ మరమ్మతులతోపాటు ప్రాథమిక పాఠశాలలో మరమ్మతులు, రంగురంగుల బొమ్మలు వేయడం, పాఠశాలకు రంగులు వేయడంతోపాటు అంగన్వాడీలో విద్యుత్ మరమ్మతులు పునరుద్ధరించారు. అనంతరం ఆ సంస్థ మేనేజర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేసి పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని అన్నారు. రాబోయే రెండేళ్లలో గ్రామ, పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనలో తమ సంస్థలో సహకారం అందించడంలో ముందు ఉ ఒటుందని అన్నారు. తమ సంస్థ ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్న మన ఊరు మనబడి వ్యవస్థాపకులు మొహమ్మద్ సాబేర్ కు కృతజ్ఞతలు తెలపడంతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న వారంతా సాబేర్ ను అభినందించారు. చింతపట్ల గ్రామాన్ని ఎంచుకొని పాఠశాలల్లో పనులు చేపట్టిన జాన్సన్ కంట్రోల్స్, యునైటెడ్ వే సంస్థల బృందానికి పాల్గొన్న వారంతా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సందీప్ కుమార్, కో మేనేజర్ అంబుజ్, ఫైనాన్స్ మేనేజర్ సౌరబ్, లక్ష్మణ్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, హెచ్ఎంలు శోభదేవి, రాజు, ఉపాధ్యాయుల, మన ఊరు మనబడి స్థాపకులు ఎండి సాబేర్, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో బిజెపి పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

– పార్టీ కార్యాలయం ప్రారంభించిన శంకర్పల్లి బీజేపీ పార్టీ ఇంచార్జ్ దేవుని పరమేశ్వర్ రెడ్డి



**శంకర్ పల్లి 23ఏప్రిల్ ప్రజా జ్యోతి:** శంకర్పల్లి మండల,మున్సిపాలిటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ కార్యాలయం నీకి ముఖ్య అతిథులగా శంకర్ పల్లి బిజెపి మండల ఇన్చార్జ్ దేవుని పరమేశ్వర్ రెడ్డి నూతన బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో లో భాగంగా దేశ వ్యాప్తంగా బిజెపి విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి బిజెపి అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ఇంచార్జ్ రాజ వర్ధన్ రెడ్డి చేవెళ్ల కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ ప్రెసిడెంట్ బిర్లా సురేష్ మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా శంకర్పల్లి మండల కార్యదర్శి రాజాసింగ్, రామకృష్ణారెడ్డి, శంకర్పల్లి మండల మాజీ అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి , జైపాల్ రెడ్డి జిల్లా కార్యదర్శి,కిసాన్ మోర్చా స్టేట్ నెంబర్ కృష్ణారెడ్డి , రాజా చంద్ర,ధరమ్ సింగ్, నందు, లక్ష్మణ్ యాదవ్, చంద్రశేఖర్ ,వీరేందర్ పాల్గొన్నారు.

## ఇస్త్రీ చేసి.. చాయ్ పోసి..

– జోగిపేటలో గాలి వినూత్న ప్రచారం




**అందోల్, ఎప్రిల్23 (ప్రజాజ్యోతి):** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మంగలవారం జోగిపేటలో తన ప్రచారాన్ని వినూత్న పంతాలో కొనసాగించారు. లాండ్రీ షాపు వద్ద ఐరన్ పెట్టె చేత పట్టీ బట్టలు ఇస్త్రీ చేసారు. మరో టీ స్టాల్ వద్ద టీ గ్లాసులో టీ పోసి అందించారు. మాజీ ఎంఎల్ఎ క్రాంతి కిరణ్, జైపాల్ రెడ్డి పట్టణ బిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులతో కలిసి పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జోగిపేటలో ప్రచారాన్ని నిర్వహించారు. దుకాణాదారులను, ప్రజలను పలకరిస్తూ తమ ఓటు కారుగుర్తుకు వేయాలంటూ ఓటర్లను కోరుతూ పట్టణంలో తన ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో గాలి మాట్లాడుతూ 6గ్యారంటీల హామీలు నెరవేర్చని కాంగ్రెస్కు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని, హామీలను నెరవేర్చని కాంగ్రెస్కు ప్రజలు తమ ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు. ప్రజలు కారు పక్క సారు పక్క అని అంటున్నారని, తెలంగాణలో 14 నుంచి 15 ఎంపీ సీట్లు గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేసారు. ఈమధ్య పట్టణంలోని బిఆర్ఎస్ కౌన్సిలర్లు పార్టీని వీడడంతో ఆలోటు గాలి ప్రచారంలో స్పష్టంగా కానవచ్చింది.

## స్వరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం ప్రాముఖ్యం

– సీఐ శంకర్ కుమార్

– జడ్పీ హైస్కూల్లో బాలిక సాధికారిక కార్యక్రమం



**యాచారం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** నేటి సమాజంలో బాలికలు తమకు తాము కాపాడుకోవడంలో ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవడం చాలా ప్రాముఖ్యమయిందని సీఐ శంకర్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నంది వనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకట రామశాస్త్రి ఆధ్వర్యంలో బాలికా సాధికారిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యులుగా సిఐ శంకర్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో తమదైన నైపుణ్యంతో కరాటేను ప్రదర్శించి తమ ప్రతిభను కనబరిచారు. అనంతరం సిఐ మాట్లాడుతూ.. స్వ రక్షణ కోసం విద్యార్థినిలకు కరాటే ముఖ్యమైనదని విద్యార్థులు కరాటే తో పాటు చదువుల్లో ఉన్నతంగా రాణించాలని సూచించారు. నేటి రోజుల్లో మహిళలపై అఘాయిత్యాలు, వేధింపులు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని వాటి నుంచి తమకు తామే రక్షించుకోవడానికి పాఠశాల స్థాయి నుంచే కరాటే విద్యను విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థినిలు కరాటేలో ప్రదర్శించిన నైపుణ్యాలు అద్భుతమని, అభినందనీయమని ఉత్తమ ప్రతిభ నైపుణ్యాలు కనబరిచిన వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమావత్ కిషన్, వెంకట్ రెడ్డి, పద్మశ్రీ, శ్రీలత, అరుణ, బోజయ్య, అజయ్ రాథోడ్, సురేష్, లక్ష్మణ్, కరాటే మాస్టర్ వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో హనుమాన్ శోభాయాత్ర





**చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల గ్రామంలో బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమన్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి పూజలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా దారి పొడుగునా జైశ్రీరామ్ నినాదాలతో చేవెళ్ల గ్రామం మారుమోగింది. హనుమాన్ భక్తులు కాషాపు జెండాలతో భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో విట్టల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి,వైభవ్ రెడ్డి, గోపాల చారి, బోజి రెడ్డి,చిలుకూరు శ్రీనివాస్,సమత వెంకటరెడ్డి,మంగలి యాదగిరి,గుడుపల్లి నరసింహ రెడ్డి, ప్రవీణ్, సాయి,మహిపాల్ రెడ్డి,రాఘవేందర్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్,వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు జరిగే చోట మౌలిక వసతులు కల్పించాలి

– మాజీ మండల అధ్యక్షుడు మహేందర్

**అందోల్, ఎప్రిల్23 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న విస్తృత ప్రచారంలో భాగంగా అందోల్ మండలం నాదులాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు ఉపాధి హామీ పనులు జరుగుచున్న చోటికి వెళ్లగా అక్కడ మౌలిక వసతులైన టెంటు, నీటి తోట్ల సదుపాయం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ పనులు జరిగే చోట టెంటు మరియు నీటి తొట్లు ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు అక్కడ పనిచేస్తున్న వారితో ముచ్చటించారు. మోడీ ప్రభుత్వం గత నెలవరకు జాతీయ ఉపాధి హామీ పని కొరకు దినసరి వేతనం 272రూ. ఉండగా ఈ నెల నుండి ఉపాధి పని కూలీలకు అందించే దినసరి వేతనాన్ని 300 రూపాయలకు పెంచిందని తెలిపారు. ఇలా బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకోవాలనే ఆలోచన చేసే మోడీ ప్రభుత్వానికి మద్దతుగా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని కోరారు.



## రేసు సత్తిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ





**శంకర్ పల్లి 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మండల పరిధిలోని మహారాజ్ పేట్ గ్రామంలోని రేసు సత్తిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో మంగళవారం నాడు శంకర్ పల్లి పట్టణంలోని మనీ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి సుశీందర్ పాల్గొన్ని వారి భావి జీవితం ఆయు, ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, సురేందర్ రెడ్డి, పాఠశాలకు, మండలానికి చేసిన సేవలు కొనియాడారు. జడ్ పి హెచ్ ఎస్ మరియు ఎం పి పి ఎస్ ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, ఎండి. తాహెర్ అలీ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, జడ్ పి హెచ్ ఎస్ పర్వేద ప్రధానోపాధ్యాయులు డి.సిద్దేశ్వర్, ఉపాధ్యాయ బృందం సురేందర్ రెడ్డిని ఘనంగా పూలమాలల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డి. మల్లా రెడ్డి, టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి, టి టి సి రాష్ట్ర అధ్యక్షులు పి. ఆశీర్వాదం పాల్గొని ఉద్యోగ విరమణ ఉద్యోగి జీవితంలో సాదరణమని ,39 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నత స్థాయికి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జి హెచ్ ఎం ఎ బాద్యులు గిరిధర్,కృష్ణయ్య, వెంకటయ్య గారు, %ూ%. జయసింహ రెడ్డి పి అర్ టి యు బాద్యులు గోవర్ధన్ యాదవ్,%ూ%. మహేందర్ రెడ్డి,టి యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దేతీవిడ్,టి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అశోక్, శంకర్ పల్లి పి ఆర్ టి యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, రాములు, టి యు టి ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు %ూ%.సుదర్శన్, %ఎ%. శ్రీనివాస్ చారి, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, శ్రీను, టి ఎస్ యు టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ, టి ఎస్ సి పి ఎస్ యు ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్, జడ్ పి హెచ్ ఎస్,పి ఎస్ మహారాజ్ పేట్ ఉపాధ్యాయులు సరిత, సంగీత, పుష్పలత, రాజేందర్ రెడ్డి, అశోక్, సుమతి లత, కృష్ణ, రియాజ్, రవీందర్ రెడ్డి, జడ్ పి హెచ్ ఎస్ పర్వేద పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీధర్ రెడ్డి, రాజు,రాజేందర్, కవిత,కాంచన లక్షిమీ, పల్లవి,ధనలక్ష్మి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య,ఎం. వెంకటేశ్వర్ రావు, బాలాజీ, మండలంలోని వివిధ పాటశాలల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఓటరు అవగాహనా ర్యాలీ




**అందోల్, ఎప్రిల్23 (ప్రజాజ్యోతి):** అందోల్ మండలం జోగిపేట పట్టణంలో మంగలవారం ఎంపిడిఓ కార్యాలయం నుండి మార్కెట్ యార్డు వరకు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటరు అవగాహనా సదస్సు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయములో మహిళా సంఘాల సభ్యులకు మరియు యువతకు ఓటు హక్కు వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయము నుంచి మార్కెట్ యర్డు వరకు మహిళలతో ఓటరు అవగాహనా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో పాండు సూచించారు. ఓటరు అవగాహనా కార్యక్రమములో ఆర్డీవో పాండు ఎంఆర్వో భాస్కర్, ఎంపిడిఓ, సీడీపీఓ ప్రియాంక, మునిసిపల్ కమిషనర్ తిరుపతి, లతో పాటు ఐకేపీ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకోవాలి

– ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు గొడుకొండ్ల ప్రవీణ్

– సమాచార హక్కు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

– నిబంధనలు పాటించని అధికారులపై ఫిర్యాదు చేస్తాం

– సమాచారం ఇవ్వడంలో గందరగోళానికి గురిచేస్తున్న అధికారులు



**యాచారం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం –2005 ను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు గొడుకొండ్ల ప్రవీణ్ అన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ కార్యకలాపాలను పౌరులకు తెలుపవడమే ఈ చట్టం అస్త్రం అన్నారు. నిబంధనల ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వశాఖలు, కార్యాలయాలలో సమాచారహక్కు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయడం తో పాటు నిర్ణీత గడువులో దరఖాస్తు దారులు అడిగిన సమాచారం ను ఇచ్చేలా అధికారులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అధికారులు తమ తమ కార్యాలయాల లొ అందుబాటులో ఉన్న సమాచారం ను ఇవ్వడానికి కూడ కాలయాపన చేస్తూ దరఖాస్తు దారులకు గందరగోళానికి గురి చేస్తూ సమాచార హక్కు చట్ట లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం నిబంధనలు పాటించని అధికారులపై గవర్నర్ కు, రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని మండలంలో గతం లో జరిగిన అవినీతి అక్రమాల ను సమాచార హక్కు చట్టం ద్వారా బయటకి తీసి ప్రజల ముందు ఉంచుతామని సమాచార హక్కు చట్టం లక్ష్యాన్ని కాపాడడానికి ముందుంటామని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పాలన మొదలుపెట్టిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య గౌడ్ ఇతరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీ నాయకుడిగా మంచి పేరున్న నాయకుడు ఈసి శేఖర్ గౌడ్ (మామ) అని గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నాను అంటూ వారికి ధైర్యం చెప్పి తనకు తోచిన ఆర్థిక సాయం చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న గొప్ప నాయకుడు శేఖర్ గౌడ్ అన్నారు. పార్టీ అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న గొప్ప నాయకుడు శేఖర్ మామ అన్నారు. పార్టీ అధిష్టానం ఎవ్వరికీ టికెట్ కేటాయించిన వారి వెన్నంటూ ఉండి వారి గెలుపు కోసం కృషి చేసిన నాయకుడని శేఖర్ మామను పార్టీ అధిష్టానం గుర్తించి నామినేట్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎన్మెల్యే స్పందించి ఈసీ శేఖర్ గౌడ్ మామకు నామినేట్ పదవి ఇచ్చేలా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పాండాల శంకరయ్య గౌడ్, తాళ్ళ మహేష్ గౌడ్, పాండాల రమేష్ గౌడ్, గౌని బాలరాజు గౌడ్ బర్ల జగదీష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఐమ్యాక్స్ త్రీడీ వెర్షన్ లో 'జై హనుమాన్'

తెలుగులో సూపర్ హీరో సినిమాల ట్రెండ్ ను తీసుకొచ్చింది హనుమాన్. ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా ఘన విజయాన్ని అందుకుంది. తాజాగా 100 రోజుల వేడుకల్నీ నిర్వహించారు. హనుమాన్ లో తేజ సజ్జ హీరోగా నటించగా ఇతర కీలక పాత్రల్ని అమృత అయ్యర్, వరలక్ష్మీ శరత్ కుమార్ పోషించారు. 300 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు అందుకున్న ఈ సినిమా దర్శకుడిగా ప్రశాంత్ వర్మకు మంచి పేరు తీసుకొచ్చింది. హనుమాన్ కు సీక్వెల్ గా జై హనుమాన్ సినిమాను ఇప్పటికే ప్రకటించారు. హనుమాన్ జయంతి సందర్భంగా జై హనుమాన్ సినిమా నుంచి అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాను ఐమ్యాక్స్ త్రీడీలో రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఐమ్యాక్స్ త్రీడీలో రాబోతున్న ఫస్ట్ తెలుగు సినిమా ఇదే కావడం విశేషం. హనుమాన్ ఘన విజయం నేపథ్యంలో జై హనుమాన్ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం జై హనుమాన్ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. స్టార్ కాస్టింగ్ తో త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందీ సినిమా.



# సందీప్ కిషన్ కొత్త సినిమా షురూ



యువ హీరో సందీప్ కిషన్ కొత్త సినిమా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ధమాకా ఫేమ్ దర్శకుడు త్రినాథరావు నక్కిన రూపొందిస్తున్నారు. కథ, స్క్రీన్ ప్లే, మాటలు ప్రసన్న కుమార్ బెజవాడ అందిస్తున్నారు. రాజేష్ దండా నిర్మాత. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు విజయ్ కనకమేడల కెమెరా స్విచ్చాన్ చేయగా, నిర్మాత దిల్ రాజు క్లాప్ కొట్టారు. నిర్మాత అనిల్ సుంకర తొలి షాట్‌కి గౌరవ దర్శకత్వం వహించారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్న ఈ 30వ సినిమాకు ఎస్ కే 30 అనే వర్కింగ్ టైటిల్ పెట్టుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ – సందీప్ కిషన్ హీరోగా కొత్త సినిమా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. త్వరలోనే సెట్స్ మీదకు తీసుకెళ్తాం. అని అన్నారు ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ – నిజార్ షఫీ, సంగీతం: లియోన్ జేమ్స్

# సూపర్ హిట్ జోడి మరోసారి



స్టార్ హీరో చిరంజీవి, హీరోయిన్ విజయశాంతిది సూపర్ హిట్ కాంబినేషన్. ఈ జంట 90వ దశకంలో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో జోడిగా కనిపించారు. సుదీర్ఘ విరామం తర్వాత చిరంజీవి, విజయశాంతి కలిసి నటించనున్నారనే టాక్ టాలీవుడ్ లో వినిపిస్తోంది. చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలో ఓ కీలక పాత్రలో విజయశాంతి కనిపించనుందట. సినిమా ద్వితీయార్థంలో వచ్చే ఆ ముఖ్య పాత్రకు విజయశాంతి అయితే బాగుంటుందని దర్శకుడు వశిష్ట ఆమెను సంప్రదించినట్లు తెలుస్తోంది. విశ్వంభరలో విజయశాంతి పాత్ర గురించి చిత్రబృందం అధికారిక ప్రకటన చేయనుంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. భారీ సోషియో ఫాంటసీ సినిమాగా తెరకెక్కుతున్న విశ్వంభరలో త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమాను వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదల చేయబోతున్నారు.

# కల్యాణ వైభోగమే..!

యువ నటి అపర్ణా దాస్ వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతోంది. ఆమె తన సహ నటుడు దీపక్ పరంబోరల్ ను పెళ్లి చేసుకోనుంది. ఈ నెల 24న కేరళ వడకెంచర్రీలోని తేవర్యాడ్ కన్వెన్షన్ సెంటర్ లో వీరి వివాహం జరగనుంది. తాజాగా హల్దీ వేడుకలు జరిగాయి. ఈ ఫొటోస్ ను సోషల్ మీడియా ద్వారా పంచుకుంది అపర్ణా దాస్. ఆమెకు చిత్ర పరిశ్రమ సహచరులు శుభాకాంక్షలు చెప్పారు. అపర్ణా దాస్, దీపక్ కలిసి నటించారు. వీరి స్నేహం ప్రేమగా మారి పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుంటున్నారు. విజయ్ హీరోగా నటించిన తమిళ సినిమా బీస్ట్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది అపర్ణదాస్. తెలుగులో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన ఆదికేశవ సినిమాలో కీలక పాత్రలో కనిపించింది నాయిక.



# మే 10న రిలీజ్ అవుతున్న "ఆరంభం"

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఆరంభం". ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన "ఆరంభం" సినిమాను మే 10న రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ తో పాటు హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేసిన 'అనగా అనగా ' లిరికల్ సాంగ్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన కథ కథనాలతో ఓ డిఫరెంట్ మూవీ చూసిన ఎక్స్‌పీరియన్స్ ను "ఆరంభం" ప్రేక్షకులకు ఇస్తుందని మూవీ టీమ్ చెబుతున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**జహీరాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గంలోని వివిధ మండలల్లోని పలు గ్రామాలలో, జహీరాబాద్ పట్టణంలోని అయా ప్రాంతలో బుధవారం హనుమాన్ జయంతి జలంధర ఘనంగా జరుపు కున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలని హనుమాన్ దేవలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. బుధవారం ఉదయం 5.30 గంటల నుండి అభిషేకాలు, అర్చనాలు నిర్వహించారు. 6.30 గంటలకు హనుమాన్ ఆలయం నుండి శాంతినగర్ కాలనిలోని ప్రదాన రహదారుల గుండా ప్రభాత్ బేరి యాత్రను నిర్వహించారు. 7.30 గంటలకు ధ్వజరోహణ, 8.00 గంటలకు హనుమాన్ దోలరోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆనంతరం భజనలు, వివిధ భక్తి గీతా ఆలపాన కార్యక్రమాలు నిర్వ హించారు. వివిధ ప్రాంతల నుండి ఆలయనికి దైవదర్శనలకు వచ్చిన భక్తుల సౌకర్యర్థం ఆలయ కమిటీ ఆద్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

# కన్నడ చిత్రసీమలోకి ఐశ్వర్య రాజేష్

కౌసల్య కృష్ణమూర్తి, వరల్డ్ ఫేమస్ లవర్ సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఐశ్వర్య రాజేష్. తెలుగుతో పాటు తమిళ, మలయాళ చిత్రాల్లో నటించే ఈ నాయిక..ఇప్పుడు కన్నడ చిత్ర పరిశ్రమలోకీ అడుగుపెడుతోంది. తన తొలి కన్నడ సినిమా ఉత్తరకాండను ఆమె ప్రకటించింది. ఈ సినిమాలో దుర్గ క్యారెక్టర్ లో ఐశ్వర్య కనిపించనుంది. ఈ చిత్రంలో స్టార్ హీరో శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కేఆర్ జి స్టూడియోస్ నిర్మిస్తోంది. రోహిత్ పడకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రకటన సందర్భంగా సహ నటులతో ఐశ్వర్య ఫొటోస్ తీసుకుంది. ఇంతకంటే నేను ఎక్కువేం అడగగలను. నా ఫస్ట్ కన్నడ మూవీ ఉత్తరకాండ శివరాజ్ కుమార్ తో చేస్తున్నా. అంటూ ట్వీట్ చేసింది. ఆమె ఇటీవల తమిళ్ మూవీ డియర్ తో ప్రేక్షకుల ముందుకొచ్చింది.



# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## – ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం



**జహీరాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )** లోక్ సభ ఎన్నికలలో దివ్యాంగుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎన్నికల నోడల్ ఆఫీసర్ తహశీల్దార్ సంజీవరావు సూచించారు. మంగళ వారం జహీరాబాద్ పట్టణంలో ఐసిడిఎస్, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడీపీఓ సునీతా బాయి, దివ్యాంగుల జిల్లా పిల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడు రాయికోటి నర్సింలు, ఎన్ పిఆర్డీ డివిజన్ అధ్యక్షుడు కె నర్సింలు, మండల అధ్యక్షుడు శివరాజ్, రాజుకుమార్, శోభమ్మ, రాజు, వెంకట్, బిస్మిలా, సూపర్ వైజర్ లు అంజమ్మ, తులసి, అనిత, విజయలక్ష్మి, నిరాజా గ్రేసి రాదమ్మ సద్గుణ,సునీత తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి పాత్రలో రాజశేఖర్

హీరో రాజశేఖర్ క్యారెక్టర్స్ ఆర్టిస్ట్ దిశగా అడుగులు వేస్తున్నారు. గతేడాది నితిన్ హీరోగా నటించిన "ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్" సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా గెస్ట్ రోల్ చేశారు రాజశేఖర్. తాజాగా ఆయన ఇలాంటి మరో ఆఫర్ కు అంగీకారం తెలిపారు. శర్వానంద్ హీరోగా నూతన దర్శకుడు అభిలాష్ రెడ్డి రూపొందిస్తున్న సినిమాలో రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాలో శర్వానంద్ తండ్రిగా ఆయన నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో "మనమే" అనే సినిమాలో నటిస్తున్నాడు శర్వానంద్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది.



# జహీరాబాద్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## – జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** మండలానికి చెందిన మాజీ సర్పంచ్ , వార్డ్ మెంబర్లు,100 మంది యువకులు ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక.. జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమవుతుంద నీ జహీరాబాద్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. పెద్ద శంకరంపేట లో టెంకటి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్, మక్త లక్ష్మా పూర్ మాజీ వార్డ్ మెంబర్ సురేష్, మల్కాపూర్ నాయకులు దాసరి నారాయణ ఆధ్వర్యంలో వెంకటేశం, సాయిలు, దానం పల్లి గ్రామానికి చెందిన రమేష్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బిజెపిలో చేరగా ఎంపీ బీబీ పాటిల్ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. దేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సేవలను వివరించి గ్రామాలలో బిజెపి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్, మాజీ సర్పంచులు సూర్యప్రకాష్, శ్రావణ్ కుమార్, బుడల కృష్ణ ,అశోక్ ,సుభాష్, గంగారం, నాయకులు అనిల్, కృష్ణ, సుభాష్, గంగారెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులున్నారు.

# పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించిన వానర

**జహీరాబాద్, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా మంగళవారం నిర్వహించిన జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల దస్తగిరి కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా పంచముఖ హనుమాన్ ఆంజనేయ స్వాముల వారికి ఉదయం 6 గంటలకు స్వాములవారికి చంద్రంతో అభిషేకం నిర్వహించి స్వాముల వారికి అలంకరణతో భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించి మంగళ హారతి స్వాములు వారికి చేశారు భక్తులు తమ మొక్కులు మొక్కి మంగళారతి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి గుడి ఆవంణలో హనుమాన్ చాలిస్ పారాయణం మహిళలు పురుషులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ చాలిస్ పారాయణం చేస్తుండడంలో బయటి నుండి ఎక్కడి నుంచో వానరుడు వచ్చి హనుమాన్ చాలిస్ పారాయణం భక్తితో వింటూ కూర్చుంది, అక్కడున్న భక్తులు చూసి వానరున్ని అరటి పండ్లు ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోలేదు ఆ పారాయణం వింటూనే కూర్చుంది భక్తులు చూసి ఆంజనేయ స్వామి దర్శించడానికి వచ్చిందని వానరుడు ఎంత భక్తితో కూర్చున్న అక్కడున్న భక్తులు తెలిపారు, మన భారతదేశంలో సనాతన ధర్మం కచ్చితంగా ఉన్నదని ఇక్కడ వచ్చి వానరుడు హనుమాన్ చాలిస్ వినడంతో ఇది నిజస్వరూపం అని ఆ భక్తుల నోట వినిపిస్తున్నాయి. హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పూజారి భక్తులు వచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అక్కడ అన్నప్రసాదం తీసుకొని తమతో ముక్కులు చెల్లించుకున్నారు, ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# గరుడ సేవలో స్వామివారు

## – వైభవంగా చివరి రోజు వేడుక



**శివ్వంపేట ప్రజాజ్యోతి :** మండల కేంద్రమైన శివంపేటలో కొలువుదీరిన శ్రీ కోదండరామస్వామి ఉత్సవాలు కనుల పండగ కొనసాగుతున్నాయి, మంగళవారం ఉత్సవాలలో చివరి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు, రాత్రి స్వామివారిని గరుడ సేవ పల్లకిలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి మంగళ హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు,ఈ కార్యక్రమం గ్రామ పురోహితులు వామన్ శర్మ,చందు పంతులు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు ఉన్నారు,

# అల్లాదుర్గంలో ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు స్థల పరిశీలన

**అల్లాదుర్గం ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ఈ నెల 30వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని బహిరంగ సభ వేదిక సభ స్థల పరిశీలన ఎంపీ బీబీ పాటిల్ మంగళవారం పరిశీలించారు. జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి లు గెలుపు కోసం ప్రధాని పాల్గొనే సభా స్థల కోసం,అల్లాదుర్గం ఐబి చౌరస్తా జాతీయ రహదారి ప్రక్కన సభ వేదిక, పార్కింగ్, సభ ప్రాంగణం కొరకు అనువైన స్థల పరిశీలన నాయకులను, కార్యకర్తలును అడిగి తెలుసుకున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా బిజెపి శ్రేణులు విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, రాములు, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బహిష్కరణ గురైన శ్రీనివాస్ గౌడ్, షేక్ అలీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,షేక్ అలీ కాంగ్రెస్ పార్టీ బహిష్కరణ గురయ్యారు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ,, పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా నడుచుకున్నందుకు, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు శ్రీనివాస్ గౌడ్,షేక్ అలీ ని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నామని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని అన్నారు, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించిన వేటు తప్పదని తెలిపారు,ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టబడి ఉండాలని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు,

# భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

## – నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి





**శివ్వంపేట ప్రజాజ్యోతి:**శివంపేట మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ భగలముఖి అమ్మవారి శక్తి పీఠాన్ని మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి,దర్శించుకున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభగలాముఖి అమ్మవారిని దర్శించుకుంటే అన్ని శుభాలే జరుగుతున్నాయని,అమ్మవారి ఆశీస్సులతో ఈసారి మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది అన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారెంటీలను ప్రజలు విశ్వసించారు అని,కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుంది అని ప్రజలు నమ్ముతున్నారు అని,,,, ప్రజల అండ కాంగ్రెస్ పార్టీకి ఉంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు,ప్రజల అండతో విజయం సాధిస్తానని నీలం మధు ధీమావ్యక్తం చేశారు,అమ్మవారి దర్శనం అనంతరం శివంపేట మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి స్వగృహంలో ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్నారు,వారి వెంట మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సువాసిని రెడ్డి,రవీందర్ రెడ్డి,కొడకంచి సుదర్శన్ గౌడ్,నవీన్ గుప్తా, లక్ష్మీకాంతం,జంగం వెంకటేష్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,వారాల గణేష్, గంగాధర్,వెంకట్రాంరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,బిస్కుంది అంజయ్య,గౌరీ శంకర్,ఎల్కంటి వినోద్,ప్రభులింగం,వజ్జ శ్రీను,ఈసారిపు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు,

# తల్లి కూతురు మిస్.. కేసు నమోదు



**శివ్వంపేట ప్రజాజ్యోతి:**తల్లి కూతురు మిస్ అయిన ఘటన నాగిరెడ్డిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది, శివంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం,,,,,, ఉజ్వల వయసు 25 సంవత్సరాలు,కూతురు అయిషీ 5 సంవత్సరాలు,,,, తో కలిసి కామారెడ్డిలో గల తల్లిగారింటికి వెళ్దామని సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఉసిరిక పల్లి బస్ స్టాప్ దగ్గర తూప్రాన్ కి వెళ్లి బస్సు ఎక్కి వెళ్ళింది అని తెలిపారు, మంగళవారం నాడు వారి (ఉజ్వల)తల్లి ఫోన్ చేసి కూతురు మనుమరాలు తన వద్దకు రాలేదు అని,బంధువులకు ఫోన్ చేసిన ఎలాంటి సమాచారం లేదు అని, ఉజ్వల భర్త అయిన గోపాల్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించింది,ఆ విషయాన్ని గోపాల్ రెడ్డి శివంపేట పోలీస్ స్టేషన్లో చెప్పి దరఖాస్తు ఇచ్చారని తెలిపారు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అన్నారు,

# వెంకట్రాంరెడ్డి గెలుపు తథ్యం

### - బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్



**కొల్చారం ప్రజా జ్యోతి:** మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు తథ్యం అని నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నర్సాపూర్ సెగ్మెంట్ తో పాటు పఠాన్ చెరువు, సంగారెడ్డి, దుబ్బాక, సిద్ధిపేట నియోజకవర్గం లలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే లు ప్రాతినిత్యం వహిస్తుందడంతో వారి సహకారం వల్ల అభ్యర్థి పార్లమెంట్ ఎన్నికలలో వెంకట్రాంరెడ్డి సునాయసంగ గెలుపొందుతాడని పేర్కొన్నారు. నియోజకవర్గం లో నాయకులు స్వార్ధ రాజకీయం కోసం పార్టీలు మారినంత మాత్రాన బి ఆర్ ఎస్ కు ఎలాంటి నష్టం లేదని తెలిపారు. జిల్లాలో సుపరిచితుడు ఎంతో మందికి కలెక్టర్ హెూదాలో సేవలందించిన వ్యక్తి వెంకట్రాంరెడ్డి కనుక ఆయన గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులందరం కృషి చేస్తున్నామన్నారు. గత శాసనసభ ఎన్నికలలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మెజార్టీతో గెలిచిన తరహా లోనే అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. పార్టీ కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నారని ముత్యం ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**హుస్నాబాద్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణ పరిధిలోని అరెపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న గాలిపల్లి రాజ్యలక్ష్మి ని మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడమే కాకుండా విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలకు దోహదపడుతూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల పట్ల గ్రామంలోని ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించడంలో కీలకపాత్ర పోషించారు. విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మిని పలువురు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ పాఠశాల చివరి రోజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ గడ్డపై కమలం జెండా ఎగరడం ఖాయం



**జగదేవపూర్, ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** మెదక్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని, బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని బిజెపి తిగుల్ బూత్ కమిటీ అధ్యక్షుడు ఉమాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో బిజెపి నాయకులు బూత్ స్థాయిలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పల్లెల అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ జరిగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో గారడి చేస్తుందని ఆరోపించారు. లోకసభలో మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు గెలువడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కనకయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణం లోని కుషాల్ నగర్ లో శ్రీ కార్యసిద్ధి బాలాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు 1,00,116/- (ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలు) మంగళవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాస రవికుమార్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్యాల బాలరాజు బాలాంజనేయ కమిటీ అధ్యక్షులు బాల రాజేశం, ట్రెజరర్ అమృతసేనారెడ్డి, కొమ్మెర సుదర్శన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నర్సింగారావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



### ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం గిరిజన రిజర్వేషన్ అమలు పై

# రాజకీయ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి

### - జూన్ 20 న ధర్నా చౌక్ వద్ద గిరిజన గర్జన




**ఖైరతాబాద్:ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఏజెన్సీ ప్రాంతాలలో వంద శాతం గిరిజన రిజర్వేషన్ అమలు పై అన్ని రాజకీయ పార్టీలు తమ స్పష్టమైన వైఖరి వెల్లడించాలని నగర బేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమురం బుచ్చయ్య దొర, ఏజెన్సీ డిఎస్సి సాధన కమిటీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ సోమేశ్, గోండ్వాన విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ దొర లతో కలిసి మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో 2024 డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటనలో ఆర్టికల్ 244 (1) ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని అన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ డిఎస్సీ, జనరల్ డిఎస్సి రెండు రకాల నోటిఫికేషన్లు ప్రకటించాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గిరిజన వంద శాతం రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల గిరిజన నిరుద్యోగులు నష్టపోయారని అన్నారు. అందువల్ల బిఆర్ఎస్ పార్టీని ఓడించి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం జరిగిందని తెలిపారు. గిరిజన ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజరీ కమిటీని తీర్మానం చేసి 100% గిరిజన రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వకపోతే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతామని హెచ్చరించారు. 100% గిరిజన రిజర్వేషన్ కోరుతూ జూన్ 20న గిరిజన గర్జన పేరుతో ఇందిర పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్న కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# వీర హనుమాన్ శోభా యాత్ర

**చేర్యాల ప్రజాజ్యోతి :**చేర్యాల మండల కేంద్రంలోని విహెచ్ పి భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభా యాత్ర స్థానిక రామాలయం నుండి మొదలుకొని అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు యాత్ర కొనసాగింది. ఈ శోభా యాత్ర లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శోభా యాత్ర కన్నుల పండుగగా చేర్యాల పుర వీధుల్లో ఊరేగింపుగా జరిగింది. ఈ శోభా యాత్రలో మహిళలు కోలాటలతో అడుకుంటూ రంగరంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్ పి నాయకులు , కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు,భక్తులు పాల్గొన్నారు



# నిరుపేద వధువు వివాహానికి పుస్తెమట్టెలు అందజేత



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**సిద్దిపేట పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ (అంబేద్కర్ నగర్) కు చెందిన బుంగ ఇందిర– కీ,, శే,, శ్రీనివాస్ కుమార్తె రవళి వివాహానికి , కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆదేశాల మేరకు,తన వంతు సాయంగా పుస్తె మట్టెలు మంగళవారం అందజేశారు . ఈ కార్యక్రమంలో సురేందర్ గౌడ్ చిరు క్రాంతి. గ్యార మల్లేశం కిట్టు. రాజు. హరి.శ్రీరామ్. వెంకట కృష్ణ. పర్శరాములు. యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# వామపక్షాలు గెలిస్తేనే పార్లమెంటులో ప్రజావాణి



చేర్యాల ప్రజాజ్యోతి :భువనగిరి నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ పంపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు,ఎం.డి అబ్బాస్ లు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం ఎన్నికల ప్రచారం లో భాగంగా సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రం లోని వాసవీ గార్డెన్ లో జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది, ఈ సమావేశానికి శశిధర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థి గెలిస్తేనే పార్లమెంట్లో ప్రజావాణిని వినిపించడానికి అవకాశం ఉంటుందని వామపక్షాల బలం తగ్గడం వలన ప్రజా సమస్యలు పక్కకు పోయి కార్పోరేట్లకు ఉపయోగపడే విధానాలు ముందుకు వస్తున్నాయని అన్నారు గత 10 ఏళ్ల బిజెపి పాలనలో కార్పొరేట్ మతోన్మాద విధానాలు బలపడ్డాయని వీటికి వ్యతిరేకంగా నికరంగా పోరాడింది దేశంలో వామపక్షాలే అని అన్నారు వామపక్ష అభ్యర్థులు గెలిస్తే ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ విధానాలను ముందుకు తేవడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు ,కౌలు రైతులకు మేలు జరగాలంటే సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ని గెలిపించాలని వారు ప్రజలను కోరారు, సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి,సీపీఎం రాష్ట్ర నాయకులు జగదీష్,అడివయ్య, సుధాకర్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాల స్వామి,రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి,గొడ్డుబర్ల భాస్కర్,సందబోయిన ఎల్లయ్య,చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో,జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగ క్రిష్ణారెడ్డి,బండకింది అరుణ్, దాసరి ప్రశాంత్, ఆలేటి యాదగిరి, చొప్పరి రవి, ఆత్తిని శారద, సింగిరెడ్డి నవీన, తాడూరి రవీందర్, అమ్ముల బాల్ నర్సయ్య, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు పాల్గొన్నారు.

### హనుమాన్ మాలదారణ స్వాముల బిక్షా

# కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: శ్రీ హనుమాన్ విజయోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణం లోని శ్రీ రామరాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయం లో మంగళవారం హనుమాన్ మాల దారణ స్వాముల బిక్షా కార్యక్రమం లో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

# సెలవుల్లో పిల్లల పట్ల శ్రద్ధ అవసరం




ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : వేసవి సెలవుల్లో పిల్లలు భవిష్యత్తుకు సంబంధించిన అంశాల పట్ల దృష్టి సారించాలని, సమయం వృధా చేయకుండా కింది తరగతుల్లో నేర్చుకున్న అంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని కొండపాక మండలంలోని దుద్దెడ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహచారి తెలిపారు. మంగళవారం నుంచి పాఠశాలకు సెలవులు ప్రకటించిన సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, పిల్లలు ఈత కొట్టాలనే సరదాతో చెరువులు బావుల వద్దకు వెళ్తుంటారని వారి విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ విద్యా సంవత్సరం దుద్దెడ పాఠశాలలో 5 వ తరగతి లో 80 మంది సీట్లు పొందారని ఇప్పటివరకు 58 మంది విద్యార్థులు అడ్మిషన్ అయ్యారని మిగతా విద్యార్థులు కూడా తొందరగా అడ్మిషన్ కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ బిజెపి మండల అధ్యక్షుడిగా బాల్ రెడ్డి నియామకం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :సిద్దిపేట జిల్లా వర్గల్ మండల అధ్యక్షుడిగా టేకులపల్లి బాల్ రెడ్డిని నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని మోహన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలు చల్లగా ఉండాలి



చిన్నకోడూర్, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి): శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయవల్ల ప్రజలు చల్లగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం సందర్భంగా మండలంలోని చిన్నకోడూర్ మండల కేంద్రంలో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ధర్మానికి న్యాయానికి ప్రతి కాగా నిలిచాడు అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దయవల్ల మండల ప్రజలు చల్లగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో డబ్బు సిజ్



చేర్యాల ప్రజాజ్యోతి :మంగళవారం చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ దామోదర్ పోలీస్ సిబ్బంది తో కలిసి చేర్యాల పట్టణం గాంధీ చౌరస్తాలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పొద్దుటూరి వెంకటేష్ తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా 62050/- వేల రూపాయలు ఉండగా సీజ్ చేయడం జరిగింది అన్నారు చేర్యాల సిఐ శ్రీను,ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది అని 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ యాత్ర



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : హనుమాన్ విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అన్ని హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద భక్తులకు తీర్థ, అన్నప్రసాదాలు అందించారు. విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్, హిందు వాహినిల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లి హనుమాన్ ఆలయం నుండి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తాలోని హనుమాన్ ఆలయం వరకు హనుమాన్ విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో శ్రీరాముడు, హనుమాన్ విగ్రహ ప్రతిమలను ఊరేగించారు. ర్యాలీలో పాటలకు యువత నృత్యాలు చేస్తు సందడి చేశారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ లు బందోబస్తు నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో 'హనుమాన్ విజయోత్సవం'



మల్కాజిగిరి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి పట్టణ పరిధిలోని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గల శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామికి మంగళవారం హనుమత్ విజయోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు సంకట విమోచన ఆంజనేయ మూల విరాట్ కు పంచామృత, ఫలరసాలతో అభిషేకం చేశారని ఆలయ కార్య నిర్వహణాధికారి ఏ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రాతఃకాల ఆరాధన, బాలభోగం స్వామి వారికి అ బి. షే క ం , సింధూరాభిషే కం, విశేష ఫల,పుష్ప అలంకరణ, వస్త్రాలంక రణ,వడమాల, సహస్ర నామార్చన సేవలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్ర మంలో ఆలయ ప్రధానా ర్చకులు ముడుంబై వెంక ట రమణాచార్యులు, అర్చకులు వేణుగోపాలా చార్యులు, వేదపండితు లు రవికుమార్ శర్మ, సూర్యనారాయణ మూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి



**మౌలాలి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** హను మాన్ జయంతి వేడుకలు మంగళవారం మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతా ల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నా రు. గాయత్రీనగర్, భరత్ నగర్, సాయినాధాపురం, వినాయక్ నగర్, షఫీన గర్, హనుమాన్ నగర్, జవహర్ నగర్ తదితర ప్రాంతాల్లోని ఆంజనేయ ఆలయాల్లో ప్రత్యేక పూజ లలోభక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మౌలాలి కమాన్ బస్టాప్ వద్ద హనుమాన్ సేవాదళ్ ఆధ్వర్యంలో భక్తులకు షర్బత్, పులిహొూర పంపిణీ చేశా రు. వివిధ ప్రాంతాల్లో హనుమాన్ శోభాయాత్ర లు ఘనంగా నిర్వహించా రు. ఆయా ప్రాంతాలు జై హనుమాన్, శ్రీరామనామ స్మరణతో మార్మోగాయి. ప్రత్యేక పూజా కార్యక్ర మంలో సంతోష్ గుప్తా, ఆదినారాయణ, గున్నాల లక్ష్మణ్ గౌడ్, గౌలీకర్ శైలేం ధర్, గౌలీకర్ దినేష్, గణే ష్,కాశీ, సత్యనారాయ ణన్, ప్రసాద్, అజయ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు ఓటు హక్కు వినియోగానికి చర్యలు : సిడిపిఓ స్వాతి





**మల్కాజిగిరి,ఏప్రిల్ 23,( ప్రజాజ్యోతి):** మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకుంటున్న ట్లు సిడిపిఓ స్వాతి, సురే ఖ తెలిపారు. మంగళవా రం నేరెడ్ మెట్ ఆర్కే పురంలోని హెలెన్ కిల్లర్ విద్య సంస్థ డిగ్రీ కాలేజీలో 'వికలాంగుల ఓటు హక్కు' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన సిడి పిఓలు స్వాతి, సురేఖలు మాట్లా డుతూ...18 సంవత్సరా ల వయస్సు నిండినప్రతి ఒక్కరూ ఓటరు జాబితా లో తమ పేరు నమోదు చేయించుకోవాలని కోరా రు. పోలింగ్ బూత్ లలో వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విక లాంగుల హక్కుల పోరా ట సమితి అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ.. పూర్తిగా నడవ లేని దివ్యాంగుల కోసం, వారి ఇంటి దగ్గరకు వెళ్లి, ఓటు హక్కును వినియోగించు కునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, సాక్ష్యం నేష నల్ ఆర్గనైజేషన్ మెంబర్ అర్.కృష్ణ నాయక్, విక లాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ డిసేబు ల్డ్ సొసైటీ తెలంగాణరాష్ట్ర అధ్యక్షుడు అర్. శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదు : మేకల మోహన్ యాదవ్ బీజేపీ సీనియర్ నేత



**మౌలాలి, ఏప్రిల్ 23,(ప్రజాజ్యోతి):** ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చని కాంగ్రెస్, అవినీతి కూపంలో కూరుకు పోయిన బీఆర్ ఎస్ పార్టీలకు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ అన్నారు.మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరుతూ మంగళవారం శివానంద్ నగర్ కాలనీలో నిర్వహిం చిన ఇంటింటీ ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ళ పాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశా రని తెలిపారు. అవినీతి రహిత పాలన అందించ డం వల్లనే మళ్ళీ నరేంద్ర మోదీ ప్రధాని కావాలని, మళ్ళీ బీజేపీ ప్రభుత్వం రావాలని దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు.ప్రజలను ఓటు అడిగే హక్కు కేవలం బీజేపీ పార్టీకీ మాత్రమే ఉందని, రాజకీయాలక తీతంగా ఈ సారి మల్కా జిగిరి లోక్ సభ ఎన్నికల్లో కమలం గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నను భారీ మెజారిటీతో గెలిపిం చాలని మోహన్ యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు వేణు, రాజు, అని ల్, నిఖిల్, సాయికుమార్, గణేష్, శేఖర్, స్వప్న, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆంజనేయ' ఆశీస్సులు అందరిపై ఉండాలి

– ఈటల రాజేందర్, మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి





**మౌలాలి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** హనుమాన్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈట ల రాజేందర్ అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్ లోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఈటల, ఆయన కోడలు ఈటల క్షమిత, స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మితో కలిసి హాజరైనా రు. ఈ సందర్భంగా ఆల య కమిటీ నిర్వాహకు లు, అతిధులను శాలువ తో ఘనంగా సన్మానించా రు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడు తూ...హనుమాన్ జయం తి సందర్భంగా అంజనీ పుత్రుడు, రామ భక్త హనుమాన్ సేవలో తరిం చే అవకాశం తమకు లభించడం తమ అదృ ష్టంగా భావిస్తున్నానన్నా రు. ఈ సందర్భంగా భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈటల క్షమిత మాట్లాడుతూ.. హనుమంతుని ఆశీస్సు లతో ప్రజలంతా సంతోషం గా ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్డీ సుబ్బారావు,ఆర్ కె శ్రీనివాస్, వీకే మహేష్, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగధీశ్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, నీలం శ్రీనివాస్, మల్లేష్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారీ, శ్రుకేష్, నరేందర్ తదితరు లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన 'మోహన్ రాజ్'



**మల్కాజిగిరి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి పార్లమెంట్ నియోజ కవర్గం ఇన్ ఛార్జ్,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యం లో మంగళవారం గౌతం నగర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు పిట్ల మోహన్ రాజ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సీఎం, ఆయనకు కాంగ్రెస్ కండు వా కప్పి, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమం 'కాంగ్రెస్'తోనే సాధ్యం

– పిట్టల శ్రీనివాస్



**మౌలాలి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నేతలు పిట్టల శ్రీనివాస్,పిట్టల నాగరాజు లు కోరారు. మంగళవారం మల్కాజి గిరి పార్లమెంట్ నియోజక వర్గం ఇన్చార్జ్ , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తయా రు చేసిన కరపత్రాలను పంపిణీ చేసి చేతి గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపిం చాలని కోరారు. అనంత రం వారు మాట్లాడుతూ.. 'కాంగ్రెస్' ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలను దశల వారీగా అమలు చేస్తుందన్నారు. ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డి, 'కాంగ్రెస్' ప్రభుత్వా నిదే నని కొనియాడారు. ఆరు గ్యారెంటీ హామీలలో 5 హామీలను అమలు చేసిందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నిలిచి పోయిన పథకాలను , ఎన్నికల ఫలితాల అనం తరం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని భరోసానిచ్చారు.సంక్షేమ పథకాలు విజయవంతం గా మీ దరి చేరాలంటే మల్కాజిగిరిలో ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో 'చేతి' గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుర వీధుల్లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర





**మౌలాలి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి) :**హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం మౌలాలి ఏపీహెచ్ బీ కాలనీలో భజరంగ్ దళ్ యువ సేన ఆధ్వర్యంలో హనుమాన్ శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి గోపాల్ ఆధ్వర్యంలో హిందూ స్వాభిమాన్ యాత్ర ఘనంగానిర్వహించారు. హనుమాన్ భక్తులుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిమతో మౌలాలి హెచ్ బీ కాలనీ , యునాని చౌరస్తా ,ఎస్ పీ నగర్ చౌరస్తా తదితర ప్రధానవీధుల గుండా శోభా యాత్రను శాంతియు తంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ సారి కూడా హనుమాన్ శోభయాత్రను నిర్వహించినట్లు నిర్వా హకులు తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమం లో బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక నాయకులు మేకల మోహన్ యాదవ్, బీఆర్ ఎస్ నాయకులు సూర్యప్రకాశ్, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత ఉస్మాన్ జన్మదిన వేడుకలు






**మౌలాలి, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉ ద్యమకారుడు , బీఆర్ఎస్ సీనియర్ నేత మహ్మద్ ఉ స్మాన్ తన జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహా ల నడుమ ఘనంగా జరుపుకున్నారు.మౌలాలి కమాన్ వద్ద నిర్వహించిన ఆయన జన్మదిన వేడుకలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయ కులు, తెలంగాణ ఉద్య మ కారులు అధిక సంఖ్య లో హజరై శుభా కాంక్షలు తెలిపారు.వారందరి సమ క్షంలో ఉస్మాన్ చేత ఎమ్మె ల్యే, కేక్ కట్ చేయించి తినిపించారు. జన్మదిన్ ముబారక్.. ఉస్మాన్ బాయ్...అంటూ పలు వురు కేకలు, కేరింత లతో శు భాకాంక్షలు తెలిపి సందడి చేశారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ.... తన సహచర ఉద్యమ కారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల నడుమ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. బీఆర్ ఎస్ పూర్వ వైభవమే తన ఏకైక లక్ష్యమన్నారు. పార్టీ మరింత బలోపేతం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కోసం అంకిత భావంతో పని చేస్తానని స్పష్టం చేశారు.

# వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలి

## - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల, ఎప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. వడగాలులతో ఇబ్బందులపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం మ ం గ ళ వా ర ం నిర్వహించారు. ఉ ష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగి పోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశిం చారు. సమావేశంలో జడ్పీ సీఈవో ఉ మారాణి, డీఆర్డీఓ శేషాద్రి, సీపీఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, డీపీఓ వీర బుచ్చయ్య, డీఎఫ్ఓ శివ ప్రసాద్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సెస్ ఎండీ సూర్య చంద్ర, ఆర్అండ్ బీ డీఈ శ్యామ్ సుందర్, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిని మార్చడం అనేది పుకారు మాత్రమే

- నేతకాని, మాదిగలు సత్తా చూపండి
- గోమాస శ్రీనివాస్ కు భీ ఫామ్ నేనే తెచ్చి ఇస్తా..
- అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది కాంగ్రెస్ పార్టీయే
- కాంగ్రెస్ ఉదయపూర్ డిక్లరేషన్లో కుటుంబానికి ఒకరికే సిటీ ఇవ్వాలి
- పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఒకే కుటుంబంలో ముగ్గురికి సీట్ ఇవ్వడం ఏంటి..?
- పెద్దపల్లిలో జరుగుతున్న ఎంపీ ఎన్నిక ధనవంతుడికి పేదోడికి జరుగుతున్న పోరు
- బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 22 :** పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థిని మార్చడం అనేది కాంగ్రెస్ పార్టీ లేపిన పుకారు మాత్రమే నని,గోమాస శ్రీనివాస్ కు భీ ఫామ్ నేనే తెచ్చి ఇస్తానని, నేతకాని, మాదిగ కులస్తులు తమ సత్తా చాటాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జరిగిన నేతకాని -మాదిగల ఆత్మీయ సమ్మేళ సమావేశానికి మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంటులో నేతకాని సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నారని బిజెపి పార్టీ గుర్తించి, గొమాస శ్రీనివాస్ నీ ఎంపీ అభ్యర్థి గా నిలబెట్టడం జరిగిందని, ఇచ్చిన అవకాశాన్ని నేతకాని సోదరులు, మాదిగ సోదరులు వినియోగించుకొని శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. గతంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళను నిలబెట్టి ధనవంతుడైన వెంకటస్వామిని రెండుసార్లు ఓడించిన చరిత్ర మనకున్నదని గుర్తు చేశారు, ఇప్పుడు మాదిగ నేతకాని ఓట్లు సుమారుగా 4 లక్షలు ఉన్నాయని, గంపగుత్తగా బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్కి పడితే మనం సులభంగా గెలవచ్చని తెలిపారు, దీనికోసం ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త, నేతకాని సోదరుడు పట్టుదలతో పని చేయాలని కోరారు. ఇప్పుడు బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని విమర్శించడానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అంశం దొరకక అభ్యర్థిని మారుస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు, శత్రువు చేసే దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మొద్దని,బీజేపీ శ్రేణులు అయోమయానికి గురి కావద్దని ధైర్యం నింపారు. 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు టిఆర్ఎస్ పాలనలో రావులు మంత్రులుగా ఉండి సామాజిక న్యాయం చేయలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రెడ్లు మంత్రులుగా ఉ న్నారని, సామాజిక న్యాయం చేయడం లేదని ఆవేదన చెందారు. బిజెపి కేంద్రంలో రెండుసార్లు దళితులైన రామ్నాథ్ కోవింద్ కు ద్రౌపతి మురుముకు దేశ ప్రథమ పౌరులుగా అవకాశం ఇచ్చి సామాజిక న్యాయం అంటే ఏంటో తెలియ చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ స్థానం కూడా కేటాయించకుండా మోసం చేసిందని, కచ్చితంగా మాదిగ సోదరులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయద్దు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని, బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని, వర్గీకరణ జరిగితే దళితుల్లో ఉన్న అన్ని వర్గాల వారికి వారి జనాభా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయని తెలిపారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేసి దళితులకు న్యాయం చేస్తానని చెప్పారని, మాదిగ సోదరులందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలవాలని, గొమాస శ్రీనివాస్కి గెలుపు కోసం పని చేయాలని తెలిపారు. బిజెపి మూడోసారి గెలిస్తే రిజర్వేషన్ తొలగిస్తున్నారని, కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీలు విష ప్రచారం చేస్తున్నాయని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిజర్వేషన్లను పెంచి అగ్రవర్ణాలలో ఉ న్నటువంటి పేదలకు కూడా రాజ్యాంగ పలాలు అందాలని10% రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబానికి ఒకటే టికెట్ అని ప్రకటించిన మీరు (కాంగ్రెస్ పార్టీ ) పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఒకే కుటుంబానికి మూడు టికెట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని స్థానికేతరుడైన గడ్డం వెంకటస్వామి కుటుంబం కబ్జా చేసి 30 సంవత్సరాలుగా రాజకీయంగా దోపిడీ చేశారని ఆరోపించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నది బిజెపి పార్టీని అని ఆయన తెలిపారు అంబేద్కర్ మహాత్ముడు రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో మాదిగల ఆగ్రహంతో సుగుణ కుమారిని బరిలో దింపి పేరు గడించిన వెంకటస్వామిని రెండుసార్లు ఓడగొట్టిన ఘన చరిత్ర మనదని అన్నారు. నేతకాని మాదిగ కులస్తులు ఏకమై గడ్డం కుటుంబాన్ని గద్ద దించి మోడీకి గిఫ్టుగా గుమాస శ్రీనివాసును పంపించారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘంజాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కూరి రాజమల్లు , దుర్గం రాజేష్, దుర్గం నగేష్, జవ్వాజి తిరుపతి దుర్గం ఎల్లయ్య , దుర్గం నర్సయ్య, టేకుమట్ల ప్రభాకర్ కామెర ప్రకాష్, గోళ్ళే రాయమల్లు, జాడి రాజన్న , ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శరత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య, గజ్జ రాజకుమార్, గోగుల మదన్మోహన్, పిప్పాల గంగరాజాం , పోట్లాల నాగరాజు, అంతర్గాం రాజమౌళి, గోమాస భూమయ్య దుర్గం రవీందర్ వినోద్ సల్లూరి, బౌతు రమేష్ , జాడి సరేష్, గోగుల నాగేందర్, వివిధ జిల్లాల, మండలాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.